మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :317 ఎడిటర్: గొడిశాల సోమయ్య గురువారం 17-04-2025 పేజీలు :8 వెల : 3 రూ



విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066




## తెలంగాణలో గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తులు

తెలంగాణలో పెట్టుబడుల పెట్టేందుకు పలు జాతీయ, అంతర్జాతీయ కంపెనీలు ఆసక్తి చూపిస్తున్నాయన్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. ప్రజాప్రభుత్వం తీసుకొచ్చిన క్లీన్ అండ్ గ్రీన్ న్యూ ఎనర్జీ పాలసీకి ఆకర్షితులై తెలంగాణలో పెట్టుబడులకు ఆయా కంపెనీలు ముందుకు వస్తున్నాయని చెప్పారు. హైదరాబాద్ రాజేంద్రనగర్ వేదికగా జరిగిన కార్యక్రమంలో భట్టి విక్రమార్క సమక్షంలో 29 వేల కోట్ల రూపాయలు పెట్టుబడులకు %ు+ =జుణజూ%తో ఎకోరేస్ ఎనర్జీ ఇండియా, జీపీఆర్ఎస్ ఆర్య కంపెనీ ప్రతినిధులు ఎంవోయూ చేసుకున్నారు. ఈ సందర్భంగా.. తెలంగాణ ప్రభుత్వ న్యూ ఎనర్జీ పాలసీతో సీఎం రేవంత్, మంత్రి శ్రీధర్‌బాబు టీమ్ దావోస్ వెళ్ళినప్పుడు సన్ పెట్రో కంపెనీ 3400 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ ఉత్పత్తికి 20వేల కోట్ల రూపాయలు పెట్టుబడులకు ఎంవోయూ చేసుకున్నట్లు భట్టి విక్రమార్క గుర్తు చేశారు.అలాగే.. మెగా కంపెనీ 1500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ ఉత్పత్తి చేయడానికి 7,500 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వచ్చిందన్నారు. ఈ రెండు కంపెనీలు డీపీఆర్ తయారు చేసే పనిలో ఉన్నాయని తెలిపారు. ఇప్పుడు 27 వేల కోట్ల పెట్టుబడులతో 5,600 మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తికి ఎకోరేస్ ఎనర్జీ ఇండియా కంపెనీ, 15 జిల్లాల్లో కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్రాజెక్టుల అభివృద్ధికి జీపీఆర్ఎస్ ఆర్య కంపెనీ 2 వేల కోట్ల రూపాయలు పెట్టుబడులు పెట్టేందుకు ఎంఓయూ చేసుకున్నట్లు వెల్లడించారు భట్టి విక్రమార్క.

### గద్దర్ అవార్డ్స్ జ్యూరీ చైర్‌పర్సన్‌గా

## జయసుధ..



హైదరాబాద్ ఎఫ్‌డీసీ సమావేశ మందిరంలో ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు , జ్యూరీ ఛైర్మన్ సినీనటి జయసుధ అధ్యక్షతన తొలిసారి గద్దర్ అవార్డ్స్ జ్యూరీ సమావేశం జరిగింది. సినీ నటి జయసుధ ఛైర్మన్ గా 15 మందితో గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డ్స్ జ్యూరిని ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు ఈసమావేశంలో తెలిపారు తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ డా.ఎస్. హరీష్. ప్రభుత్వం అప్పగించిన బాధ్యతను ఛాలెంజ్ గా తీసుకుని ఈ ఎంపిక ప్రక్రియను పూర్తి చేస్తామని చెప్పారు జయసుధ. తెలుగు చలనచిత్ర రంగానికి జాతీయ స్థాయి గుర్తింపు తెచ్చే విధంగా వ్యవహరించాలని జ్యూరీ సభ్యులను కోరారు దిల్‌రాజు. జ్యూరీలో నిష్ణాతులైన వారిని ప్రభుత్వం నియమించినట్లు తెలిపారు. 14 ఏళ్ల తర్వాత ప్రభుత్వం చలన చిత్ర అవార్డ్స్ ను ఇస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో కూడా చలన చిత్ర అవార్డ్స్ కు ఇంత స్పందన రాలేదన్నారు దిల్‌రాజు.ఇక గద్దర్ అవార్డ్స్ 2లో

## భూ భారతి చట్టం ప్రారంభంపై మంత్రి కీలక ప్రకటన



తెలంగాణలో పలు రకాల భూ సమస్యలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. ఈ క్రమంలో రానున్న రోజుల్లో అనేక భూ సమస్యలకు పరిష్కారం లభించనుందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తున్న భూ భారతి చట్టం, భూముల సమస్యలను పరిష్కారానికి ఒక మంచి అవకాశమని మంత్రి తెలిపారు. ఈ క్రమంలో రేపటి (ఏప్రిల్ 17) నుంచి ఈ చట్టాన్ని పైలెట్ ప్రాజెక్టుగా అమలు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ చట్టం ద్వారా, భూముల సంబంధిత వివాదాలను త్వరగా పరిష్కరించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.భూ భారతి చట్టం, తెలంగాణలో భూముల సమస్యలను పరిష్కరించడానికి రూపొందించబడింది. ఈ చట్టం ప్రకారం, రాష్ట్రంలోని పలు మండలాల్లో పైలెట్ ప్రాజెక్టుగా రెవెన్యూ సదస్సులు నిర్వహించబడతాయి. ఈ సదస్సుల ద్వారా, ప్రజలకు భూ భారతి చట్టం గురించి అవగాహన కల్పిస్తారు. ఈ నేపథ్యంలో నారాయణ్‌పేట జిల్లా మద్దూర్ మండలంలోని కాజాపురం గ్రామంలో ఈ ప్రాజెక్ట్‌ను ప్రారంభించడానికి మంత్రి శ్రీనివాసరెడ్డి సిద్ధమయ్యారు.ఈ చట్టాన్ని ఖమ్మం జిల్లా నేలకొండపల్లి, కామారెడ్డి జిల్లా లింగంపేట, ములుగు జిల్లా వెంకటాపూర్ మండలాల్లో ప్రయోగాత్మకంగా ప్రారంభించనున్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా భూముల సంబంధిత వివాదాలను పరిష్కరించడానికి ప్రభుత్వం తీసుకునే చర్యలు ప్రజలకు స్పష్టంగా 2లో

## తెలంగాణ పోలీసులకు

### సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు



దేశంలోనే అత్యుత్తమ పనితీరు కబరుస్తూ.. తెలంగాణ పోలీసు శాఖ అగ్రస్థానంలో నిలిచినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రశంసించారు. తెలంగాణ పోలీసు శాఖకు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. కోటి కంటే ఎక్కువ జనాభా ఉన్న 18 రాష్ట్రాల్లో పోలీసింగ్ విషయంలో తెలంగాణ పోలీసు శాఖ మొదటి స్థానంలో నిలిచినట్లు 'ఇండియా జస్టిస్ రిపోర్ట్-2025 తేల్చింది. ఈ నివేదికను టాటా ట్రస్ట్, సెంటర్ ఫర్ సోషల్ జస్టిస్, కామన్ కాజ్ వంటి ప్రఖ్యాత సంస్థలు రూపొందించాయి. ఇందులో తెలంగాణ పోలీసులకు గొప్ప గుర్తింపు దక్కడం వారి కృషికి దక్కిన గౌరవమని, ఈ ఘనత 2లో


## సింగరేణి చరిత్రలో కొత్త అధ్యాయం.

సింగరేణి సంస్థ చరిత్రలో కొత్త అధ్యాయం మొదలైంది. తొలిసారి ఇతర రాష్ట్రాల్లో తవ్వకాలు చేపట్టింది , సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (%ూజజూ%). బుధవారం(ఏప్రిల్ 16) నుంచి ఒడిశాలోని నైనీ బొగ్గు గనిలో ఉత్పత్తి ప్రారంభించింది. ఈమేరకు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి తెలిపారు. భారతదేశ ఇంధన భద్రత, ఆర్థిక వృద్ధికి ఇది గర్వకారణం అన్నారు. సింగరేణి విస్తరణ, పెరుగుతున్న సహకారాన్ని సూచిస్తుందన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చొరవతో కేంద్ర ప్రభుత్వం, బొగ్గు మంత్రిత్వ శాఖ తరపున, ఈ బొగ్గు బ్లాక్ నిర్వహణలో ఉన్న అడ్డంకులు తొలగిపోయాయని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. మొత్తం సింగరేణి కుటుంబం విజయం సాధించాలని, రాబోయే అనేక మైలురాళ్లను అధిగమించాలని కోరుకుంటున్నట్లు కిషన్ రెడ్డి సోషల్ మీడియా ఎక్స్ వేదికగా వెల్లడించారు.




## హిందూ ట్రస్ట్‌లో ముస్లింలను అనుమతిస్తారా..?



వక్ఫ్ సవరణ చట్టాన్ని సవాలు చేస్తూ దాఖలైన అనేక పిటిషన్లను విచారించిన సుప్రీం కోర్టు, కొత్త చట్టంలోని అనేక నిబంధనల గురించి స్పందించింది. ముఖ్యంగా వక్ఫ్ ఆస్తులపై నిబంధనల గురించి కఠినమైన ప్రశ్నలు వేసింది. కేంద్ర ప్రభుత్వ వక్ఫ్ కౌన్సిల్‌లో ముస్లిమేతరులను చేర్చే నిబంధనపై సుప్రీంకోర్టు ఎక్కువ దృష్టి పెట్టింది. ఈ నిబంధనను ఆధారంగా చేసుకొని.. కేంద్ర ప్రభుత్వం ముస్లింలను హిందూ ఛారిటబుల్ ట్రస్టులలో భాగం కావడానికి అనుమతిస్తుందా? అంటూ కేంద్ర ప్రభుత్వాన్ని ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం ప్రశ్నించింది.కేంద్రం తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాను ప్రశ్నిస్తూ.. "వక్ఫ్ బై యూజర్"ను ఎలా అనుమతించలేరని ప్రశ్నించింది, ఎందుకంటే చాలా మందికి అటువంటి వక్ఫ్‌లను నమోదు చేసుకోవడానికి అవసరమైన పత్రాలు ఉండవు. దేశంలోని అనేక ప్రాంతాల్లో 2లో

## గద్దర్ అవార్డ్స్ జ్యూరీ చైర్‌పర్సన్‌గా జయసుధ..

కు అన్ని కేటగిరీ లకు కలిపి 12వందల 48 నామినేషన్లు అందినట్లు దిల్ రాజు తెలిపారు. ఈ నెల 21 వ తేదీ నుండి నామినేషన్ల స్క్రీనింగ్ ప్రక్రియ జరుగుతుందన్నారు. ఈ గద్దర్ అవార్డలకు వివిధ క్యాటగిరిల ఎంట్రీ ల నుంచి వచ్చిన నామినేషన్ల స్క్రీనింగ్ ప్రక్రియ గురించి సభ్యులు చర్చించారు. ఈ పురస్కారాలకు వ్యక్తిగత క్యాటగిరి లో 11వందల 72, ఫీచర్ ఫిలిం, బాలల చిత్రాలు, డెబిట్ చిత్రాలు, డాక్యుమెంటరీ లేదా లఘుచిత్రాలు, ఫిల్మ్ క్రిటిక్స్, పుస్తకాలు తదితర క్యాటగిరిలలో 76 దరఖాస్తులు వచ్చినట్లు జ్యూరీ తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డ్స్ కు అందిన నామినేషన్లను నిష్పక్షపాతంగా పరిశీలించాలని జ్యూరీ సభ్యులను ఎఫ్ డి సి ఛైర్మన్ దిల్ రాజు కోరారు.

## తెలంగాణ పోలీసులకు
## సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు

రాష్ట్ర ప్రజలందరికీ గర్వకారణమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.దేశంలోనే అగ్రస్థానంలో నిలిచినందుకు సీఎం రేవంత్ రెడ్డి యావత్ పోలీసు సిబ్బందికి ట్వీట్ ద్వారా అభినందనలు తెలిపారు. శాంతిభద్రతలు కాపాడడం, నేరాలను నియంత్రించడం, నేరస్థులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసుల నమోదులో పారదర్శకత చూపడం ద్వారా తెలంగాణ పోలీసులు రాష్ట్రంలో శాంతి, న్యాయం నిలబెట్టడంలో విజయవంతమయ్యారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

## హిందూ ట్రస్ట్‌లో ముస్లింలను
## అనుమతిస్తారా..?

నిరసనలకు దారితీసిన కొత్త వక్ఫ్ చట్టాన్ని సవాలు చేస్తూ 73 పిటిషన్లు దాఖలు అయ్యాయి. పిటిషనర్లలో ఒకరి తరపున హాజరైన సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ మాట్లాడుతూ.. కొత్త చట్టంలోని అనేక నిబంధనలు మతపరమైన వ్యవహారాలను నిర్వహించుకునే స్వేచ్ఛకు హామీ ఇచ్చే రాజ్యాంగంలోని ఆర్టికల్ 26ను ఉల్లంఘిస్తున్నాయని అన్నారు.

## ఇన్ఫినిటీ మాల్ లో గేమ్ ఆన్ ప్లే జోన్ ప్రారంభం

### హాజరైన దర్శకుడు రామ్ గోపాల్ వర్మ, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ



**శేరిలింగంపల్లి (నమస్తే హైదరాబాద్) :** చిన్నారుల ఆటవిడుపు కోసం విభిన్న రకాల, వినోద భరితాన్ని పంచే ఆటలతో ఏర్పాటు చేసిన గేమ్ ఆన్ ప్లే ఏరియా ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ ముఖ్యఅతిథిగా హాజరై, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, నిర్మాత రాక్ లైన్ వెంకటేష్, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వేసవి సెలవుల్లో పిల్లలకు ప్రత్యేక వినోదాన్ని అందించేందుకు గేమ్ ఆన్ ప్లే జోన్ ను చందానగర్ లో ఏర్పాటు చే య డం అభినందనీయమన్నారు. తక్కువ ఛార్జీలతో అన్ని వర్గాల వారికి అందుబాటులో ఉండేలా ప్లే జోన్ ను కొనసాగించాల్సిందిగా నిర్వాహకులను కోరారు. అనంతరం నిర్వాహకులు అభిలాష్, శ్రావ్యలు మాట్లాడుతూ.. చిన్న, పెద్ద వయస్సుతో సంబంధం లేకుండా అందరూ సందడిగా గేమ్స్ ఆడుకునేందుకు వీలుంది. వర్చువల్ గేమ్స్, బౌలింగ్, సాఫ్ట్ ప్లే, క్రికెట్, హ్యూమన్ క్లా, కార్నివాల్ గేమ్స్, డాషింగ్ కార్స్ గేమ్స్ అందుబాటులో ఉన్నాయి. వీటితోపాటు పుట్టినరోజు వేడుకలు, రుచికరమైన భోజనం అందుబాటులో ఉంటాయి. ఈ కార్యక్రమంలో గేమ్ ఆన్ నిర్వాహకులు, డైరెక్టర్ బాబీ, నటులు సామ్రాట్, రోల్ రైడా, గాయత్రి భార్గవి, జనార్ధన్ మహర్షి, తదితరులు పాల్గొన్నారు.




## భూ భారతి చట్టం ప్రారంభంపై మంత్రి కీలక ప్రకటన

తెలియజేస్తారు. దీంతోపాటు రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టరేట్ల ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహించబడతాయి. ఈ సదస్సులలో, ప్రజలు తమ భూములపై ఉన్న సమస్యలను, వివాదాలను ప్రభుత్వ అధికారులకు తెలియజేయవచ్చు. ఈ విధంగా, ప్రజలతో నేరుగా సంబంధం ఏర్పడుతుంది. వారి సమస్యలను త్వరగా పరిష్కరించడానికి ప్రభుత్వం కృషి చేస్తుంది.భూ భారతి చట్టం ప్రకారం, కోర్టు పరిధిలో ఉన్న భూముల మినహా ప్రతి దరఖాస్తును మే 1వ తేదీ నుంచి పరిష్కరించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఇది ప్రజలకు ఒక మంచి అవకాశం, ఎందుకంటే వారు తమ భూములపై ఉన్న వివాదాలను త్వరగా పరిష్కరించుకోవచ్చు. ఈ చట్టం ద్వారా తెలంగాణలో భూముల సమస్యలు తగ్గుతాయని ప్రజలు ఆశిస్తున్నారు. భూములపై ఉన్న వివాదాలు, అన్యాయాలు, ఇతర సమస్యలు పరిష్కరించబడితే, ప్రజలు సంతోషంగా జీవించగలుగుతారు.

## ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తూ ముందుకు వెళ్తున్నకాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న చరిత్ర కాంగ్రెస్ పార్టీది
- కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దాసరి శ్రీను



**నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఏప్రిల్ 16:** ఇందిరమ్మ రాజ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ ముందుకు వెళుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దాసరి శ్రీను అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ ద్వారా దళిత జాతికి సువర్ణ అధ్యాయం ప్రారంభమవుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోని ఎస్సీల్లో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పదేళ్లు పరిపాలించిన నాటి ప్రభుత్వం ఏనాడు కూడా ఎస్సీ వర్గీకరణ అమలుకు మొగ్గు చూపలేదని మండిపడ్డారు. దళితుల్లోని అన్ని ఉపకులాలకు సమన్యాయం జరగాలన్న లక్ష్యంతో నాడు మందకృష్ణ మాదిగ ఏర్పాటు చేసిన ఎమ్మార్పీఎస్ ఉద్యమంతో 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటం జరిపారని తెలియజేస్తూ 30 ఏళ్ల పోరాటం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ఫలించిందని అన్నారు.నాడు తెలంగాణ తల్లి సోనియాగాంధీ ఆశీస్సులతో ప్రత్యేక తెలంగాణ ఏర్పడడంతో పాటు నేడు ఎస్సీ వర్గీకరణ దేశంలోనే మొట్టమొదటిసారి అమలు చేసిన ఘనత రాష్ట్రం తెలంగాణ, కాంగ్రెస్ ప్రభుత్వానిది అన్నారు. ఆగస్టు ఒకటిన తీర్పు వెలువడిన మొదటి రోజే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు అసెంబ్లీలో వర్గీకరణములు చేసే మొదటి రాష్ట్రం అవుతుందని చెప్పినట్లుగానే నేడు అమలు చేశారని హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం దళితులకు అండగా ఉంటూ వారి అభ్యున్నతికి కృషి చేస్తుందన్నారు.1960 లోనే దళితుడిని ముఖ్యమంత్రిని చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదన్నారు.నాటి టీఆర్ఎస్ పార్టీ దళితున్ని ముఖ్యమంత్రిని చేస్తానని నయవంచన చేసి అధికారంలోకి వచ్చిన పార్టీ బీఆర్ఎస్ అని ఎద్దేవ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ ముందుకు వెళుతుందని అన్నారు. సబ్బండ వర్గాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు.ఎస్సీ వర్గీకరణపై మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అధ్యక్షతన వేసిన క్యాబినెట్ సబ్ కమిటీకి, అందులో భాగస్వామి అయినా నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత తుంగతుర్తి శాసనసభ్యులు మందులు సామెల్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లేష్ జన్మదిన వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మందుల సామెల్



**నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఏప్రిల్ 16:** కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు సౌమ్యుడు మండల పరిధిలోని సంగేమ్ గ్రామానికి చెందిన కలకోట్ల మల్లేష్ జన్మదిన వేడుకలు బుధవారం హైదరాబాదులోని ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే మందుల సామెల్ సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లేష్ తో కేక్ కట్ చేయించి మిఠాయి తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కష్టపడి పనిచేస్తూ ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు.శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఎమ్మెల్యే కుమారులు మందుల భాను కిరణ్, సూర్య కిరణ్, తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, సేవాదళ్ నియోజకవర్గం అధ్యక్షులు పాల్వాయి నాగరాజు, మంగళపల్లి నాగరాజు, మల్లెపాక చంటి తదితరులు ఉన్నారు.

## భారతదేశంలో ఎస్సీ వర్గీకరణ విప్లవాత్మక నిర్ణయం


### అమలు చేసిన మొదటి రాష్ట్రంగా తెలంగాణ
### కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పాల్వాయి పరశురాములు



**నాగారం,నమస్తే హైదరాబాద్: (ఏప్రిల్ 16 )** భారతదేశంలో ఎస్సీ వర్గీకరణ విప్లవాత్మకమైన నిర్ణయాన్ని అమలు చేసిన మొట్టమొదటి రాష్ట్రంగా తెలంగాణ చరిత్రలో నిలిచిపోతుందని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పాల్వాయి పరుశురాములు అన్నారు. మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలనే డిమాండ్ ను పరిష్కరించి సామాజిక న్యాయం యొక్క గొప్ప చర్యను అమలులోకి తీసుకురావడం ద్వారా అన్ని వర్గాల దళితులకు సాధికారత మరియు అవకాశాలను కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సి వర్గీకరణ అమలు చేస్తూ ఒక గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిందని అందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్న అన్నారు.ఎస్సీ వర్గీకరణ అమలు చేయడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వానికి అణగారిన వెనుకబడిన కులాల పట్ల దళితుల పట్ల ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందని అన్నారు. ఎస్సీ వర్గీకరణ నిర్ణయం రాష్ట్రాలది అని సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన వెంటనే అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పి ఇచ్చిన మాట తప్పకుండా వెంటనే జస్టిస్ షమీమ్ అక్తర్ ద్వారా ఏక సభ్య కమిషన్ ఏర్పాటు చేసి 60 రోజులలో కమిషన్ ఇచ్చిన నివేదిక ఆధారంగా ఎస్సిలలో ఉన్న 59 ఉపకులాలను ఏ బి సి మూడు వర్గాలుగా విభజించి వారికి సముచిత న్యాయం కల్పించడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. ఎస్సి వర్గీకరణ అమలు వలన ఎస్సీ ఉపకులాల్లో ఉన్న అన్ని వర్గాల వారికి సమాన అవకాశాలు దక్కుతాయని అన్నారు. అందుకు సహకరించిన కమిటీకి ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు దామోదర రాజానర్సింహా,ఉత్తమ్ కుమార్ రెడ్డి శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్, సీతక్కకు,యావత్ తెలంగాణ 59 ఉప కులాలు మద్దతు తెలియచేస్తున్నాయని అన్నారు.అదే విధంగా ఎస్సీ వర్గీకరణ ఏర్పాటులో బాగామై సహకరించిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ కి కృతజ్ఞతలు తెలియచేస్తున్న అన్నారు. అన్ని పార్టీలు వర్గీకరణకు అమలుకు అనుకూలమని మాటలు మాత్రమే చెప్పాయని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఎస్సి వర్గీకరణ చేస్తామని ఇచ్చిన మాట ప్రకారం అమలు చేసి చూపించిందని అన్నారు. అందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు అదేవిధంగా ఇంతవరకు ఏ ప్రభుత్వం చేయని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డు పైన సన్నబియ్యాన్ని అందజేసి పేదింటి బిడ్డలకు కడుపు నిండా అన్నం పెట్టి ఆహార భద్రతకు పెద్దపీట వేసిందని అన్నారు.

## సన్న బియ్యంతో పాటు 12 రకాల నిత్యవసర వస్తువులను అందజేయాలి

**12 రకాల నిత్యవసర వస్తువులను ఇవ్వాలని పిఓడబ్ల్యు , పి డి ఎస్ యు ఆధ్వర్యంలో సివిల్ సప్లై ఆఫీసర్ కు వినతి పత్రం అందజేత**



**నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఏప్రిల్ 16:** ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ ఆధ్వర్యంలో సివిల్ సప్లయ్ అధికారికి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రేషన్ షాపుల్లో ప్రజలకు సన్న బియ్యం ఇవ్వడం హర్షించదగిన విషయము దీనిని ప్రతి ఒక్కరూ అభినందించాల్సిందే అదేవిధంగా నిత్యవసరాల ధరలు రోజురోజుకు పెరుగుతూ పేద ప్రజలు కొనలేని పరిస్థితిలో ఉన్నందున 2014 ముందు కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ షాపుల్లో ఉప్పు, పప్పు, చింతపండు, కిరోసిన్, మంచి నూనె ,తదితర 12 రకాల వస్తువులను ఇచ్చేవాళ్లు అదేవిధంగా ఇప్పుడు కూడా 12 రకాల వస్తువులను ఇచ్చి పేద ప్రజలకు ప్రభుత్వం అండగా నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షుడు మారసాని చంద్రకళ, జిల్లా నాయకులు పట్టా కల్పన, మరియు ఐతరాజు పద్మ, పజ్యూరి రేణుక పిఓఎల్ నాయకుడు కట్ట రమేష్, రేహమతి పాల్గొన్నారు

## బాల్య మిత్రుడికి ఆర్థిక సహాయం అందజేత



**నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఏప్రిల్ 16:** తమతో కలిసి చదువుకొని, ఆటపాటల్లో తమతో కలిసి మెలసి తిరిగిన తమ స్నేహితునీ కుటుంబం ఆపదలో ఉండటం వారిని కలిసి వేసింది. స్నేహితునీ కుటుంబం బాగా ఉ ఒడటం కోసం ఆదుకోవాలని వారంతా భావించారు. వాట్సాప్ గ్రూప్ లో ఒకరికొకరు అనుకొని ఆర్థిక సహాయం చేయడానికి అంతా కలిసి ముందుకు వచ్చారు.ఆర్థిక ఆపదలో ఉన్న మిత్రుడు కుటుంబానికి ఆర్థిక చేయుతను అందించి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు తోటి చిన్ననాటి మిత్రులు. మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన దికొండ కృష్ణ తల్లి ఇటీవల అనారోగ్యంతో మరణించింది. దీంతో తన మిత్రుడి ఆర్థిక స్థితిగతులను గ్రహించిన 2007-2008 పదవ తరగతి బ్యాచ్ మిత్రులు వాట్సాప్ వేదికగా ఒకరికి ఒకరు చర్చించుకుని తమకు తోచిన ఆర్థిక సహాయాన్ని జమచేసి రూ .26000 వేల రూపాయలను స్నేహితుడికి బుధవారం అందజేసి ఎల్లవేళలా అండగా ఉంటామని మనోధైర్యాన్ని ఇచ్చారు.

## జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ కమిటి ఎన్నిక

### తిరుమలగిరి మండల కోఆర్డినేటర్ గా ఎర్ర యాదగిరి



**సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి) :-** తిరుమలగిరి మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఈ రోజు జై బాపు,జై భీమ్,జై సంవిధాన్, అభియాన్, మండల కోఆర్డినేటర్ గా తాటిపాముల గ్రామానికి చెందిన ఎర్ర యదగిరి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ ఎన్నికకు సహాకరించింన తుంగతుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు మందుల సామేల్ ,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, మండల అధ్యక్షులు ఎల్సోజ్ నరేష్ కు నా ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతూ తిరుమలగిరి మండల కోఆర్డినేటర్ గా నాపైన పెట్టిన బాధ్యతను ప్రజలలోకి తీసుకెల్లి జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్, కార్యక్రమాన్ని అన్ని గ్రామాల్లో నిర్వహించి ప్రజలకు చేరే విధంగా కృషి చేస్తాను అని అన్నారు . ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావతు జుమ్మిలాల్ నాయక్, జిల్లా యువజన ఉపాధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, తుంగతుర్తి నియోజక వర్గం యువజన సంఘం ఉపాధ్యక్షులు బాకీ సజ్జన్, మండల యువజన అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్, తుంగతుర్తి ప్రెస్ క్లబ్ ఇన్చార్జి కందుకూరి లక్ష్మయ్య, మండల యువజన ఉపాధ్యక్షులు బో%శీ%డ్ల వంశీ, పేరాల నరేష్,వార్డు ఇన్చార్జి పత్తేపురం సుధాకర్, మల్లయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు నాయిని కృష్ణ, భాస్కర్, రామోజి,శ్రీనివాస్, కిషన్, గదరా బోయిన లింగయ్య, బిచ్చ నాయక్, గజ్జి లింగయ్య,రాకేష్, జటోతు మోహన్, లకుపతి,యాకయ్య,నరేష్ తదితరులు నాయకులూ పాల్గొన్నారు.

## కుకట్ల సాయిలు చిత్రపటానికి పూలమాలవేసి ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్ )**దేవరుప్పుల మండలం అప్పిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కూకట్ల సాయిలు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా. బుధవారం విషయం తెలుసుకున్న పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఇటీవల మృతి చెందిన కుకట్ల సాయిలు ఇంటికి వెళ్లి వారి చిత్రపటానికి పూలమాల వేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో. దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు , మహిళా అధ్యక్షురాలు మాలతి, గ్రామ కమిటీ అధ్యక్షులు కూకట్ల కొమురయ్య, మాజీ సర్పంచ్ పులిగిల్ల మల్లయ్య, దావెరా అనిల్, రామచంద్రు నాయక్,గనుపాక ప్రదీప్, మాసంపల్లి నరసయ్య, కాంటూరి నరసింగ రావు, పులిగిల్ల అఖిల్, గాదరి పాల్సన్, దండు వెంకన్న, అంబటి రాంరెడ్డి, కదం యాదయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల్ని ఇబ్బంది పెడితే ఊరుకునే ప్రసక్తే లేదు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు.



**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి) :** కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంప్ కార్యాలయానికి నియోజకవర్గానికి చెందిన మహిళలు బుధవారం వచ్చి తమ గోడు వెళ్ళబోసుకున్నారు ముఖ్యంగా నియోజకవర్గంలో మంచినీరు అందక చాలా ఇబ్బంది పడుతున్నామని. గత పదేళ్ల కాలంలో మంచినీటికి ఎప్పుడు ఇబ్బంది పడిన దాఖలాలు లేవని గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు బిందెలతో ఏ విధంగా ఎదురు చూడాల్సిన పరిస్థితి ఉందో ఇప్పుడు అలాగే ఉందని. అంతేకాకుండా ప్రభుత్వం మంచినీరు సరఫరా చేయక, తమ బోరులు వేసుకుంటే అవి కూడా తీసుకెళ్లిపోయి అక్రమంగా కేసులు పెట్టి వేధిస్తున్నారని తాము ఎలా బతకాలని విలపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ ప్రజలకు కనీసం మంచినీళ్ల కూడా అందనీయకుండా వారిపై ఈ విధంగా అక్రమంగా కేసులు పెట్టి వేధించడం ఎంతవరకు సబబుఅని వారికి మంచినీరు ఇవ్వక వారు వేసుకున్న బోర్లను తీసుకెళ్లిపోయి మీరేమో నీళ్ల ట్యాంకులను బయటకు అమ్ముకుంటారని అధికారులు పై ఆగ్రహం వ్యక్తం చేశార.. ఇదే పరంపర కొనసాగితే మంచినీటి సరఫరా కార్యాలయం ముందు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేయాల్సిన పరిస్థితి వస్తుందని తక్షణమే ఇటువంటి చర్యలు ఉపసంహరించుకోవాలని ప్రజలకు ఏమాత్రం ఇబ్బంది కలిగినా ఊరుకునే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హెచ్చరించారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ ల విగ్రహావిష్కరణకు ప్రతి ఒక్కరు హాజరై విజయవంతం చేయాలి-పత్తేపురం శోభన్ బాబు



**నాగారం నమస్తే హైదరాబాద్: (ఏప్రిల్ 16 )** మండల పరిధిలోని పసునూరు గ్రామంలో ఈనెల 25వ తారీఖున ప్రారంభం కానున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ ల విగ్రహావిష్కరణకు మండలంలోని ప్రతి ఒక్కరు రాజకీయ నాయకులు, ఉద్యమకారులు,ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహావిష్కరణ కమిటీ అధ్యక్షులు ఫతేపురం శోభన్ బాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పద్మశ్రీ అవార్డు గ్రహీత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ, రాష్ట్ర కళామండలి అధ్యక్షులు డాక్టర్ మల్లెపాక అనిల్ కుమార్ మాదిగ హాజరవుతున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధికార ప్రతినిధి వీరయ్య అశోక్ గోపి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## అలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఘనంగా వీడ్కోలు సమావేశం





**నమస్తే హైదరాబాద్ :** అలేర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో సీనియర్ విద్యార్ధుల కు ఫస్ట్ మరియు సెకండ్ ఇయర్ విద్యార్థులు బుధవారం రోజు ఘనంగా వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసారు.ఈ సమావేశానికి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ మల్లేశం అధ్యక్షత వహించారు.వారు మాట్లాడుతూ..విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవడానికి తగిన సూచనలు చేసారు.కళాశాల ఎగ్జామినేషన్ కోఆర్డినేటర్ డాక్టర్ బి.రవిందర్ మాట్లాడుతూ...విద్యార్థులందరూ ఇక్కడితో చదువు ఆపకుండా పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేయాలని అప్పుడే వారి చదువుకు ఒక సాఫల్యత ఏర్పడుతుందని తెలిపారు.డాక్టర్ కందుకూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... సమయాన్ని ఎలాసద్వినియోగం చేసుకోవాలి,క్రమశిక్షణ తో ఎలా విజయాన్ని అందుకోవచ్చు,డబ్బుకు ఎలాంటి ప్రాధాన్యతను ఇవ్వాలి అలాగే ఉన్నత చదువులు చదివి తల్లి తండ్రుల ఆశయాలను విద్యార్థులు ఎలా నెరవేర్చవచ్చో తెలిపారు.ఈ వీడ్కోలు సమావేశం లో డాక్టర్ ఎన్ సి సౌజన్య,డాక్టర్ జ్యోతి,శ్రీమతి నాగమణి,శ్రీ కర్ణాకర్ జేకేసీ మెంటార్,శ్రీ ఉదయ్ భాస్కర్ సీనియర్ అసిస్టెంట్ మరియు ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.విదార్థులు మాట్లాడుతూ..తమకు ఈ కళాశాలతో,ఇక్కడి స్టాఫ్ తో ఉన్న అనుబంధాన్ని,అభిమానాన్ని చెబుతూ కన్నీళ్ల పర్యంతమయ్యారు.కళాశాలలో ఏర్పాటు చేసిన నృత్య,సాంస్కృతిక ప్రదర్శనలు వీడ్కోలు సమావేశాన్ని అలరించాయి.

## మృతుడి కుటుంబానికి ఏఎంసి చైర్మన్ వెంకటయ్య, పాక్స్ చైర్మన్ రాజేష్ ఖన్నా పరామర్శ



నమస్తే హైదరాబాద్ : :అనారోగ్యం కారణంగా మృతి చెందిన మృతుడి కుటుంబాన్ని వర్దన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా లు పరామర్శించారు. వర్దన్నపేట మండలంలోని కట్ర్యాల గ్రామానికి చెందిన మునుకుంట్ల రాజు అనారోగ్యంతో మృతి చెందగా వర్దన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు వర్దన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా లు బుధవారం మృతుడి స్వగృహానికి చేరుకొని పార్థివదేహాన్ని సందర్శించి,పూలమాలవేసి నివాళులర్పించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు.కుటుంబ యజమాని రాజు ను కోల్పోయి నిస్సహాయ స్థితిలో ఉన్న వారి కుటుంబ పరిస్థితులను ఎమ్మెల్యే నాగరాజు దృష్టికి తీసుకెళ్లగా మానవతా హృదయంతో స్పందించిన ఎమ్మెల్యే చనిపోయిన రాజు కుటుంబానికి ఏళ్లవేళల కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షుడు బండారి సతీష్ గౌడ్,మాజీ ఉప సర్పంచ్,కాంగ్రెస్ పార్టీ మైనార్టీ మండల అధ్యక్షుడు ఎండీ అక్బర్, కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ వరంగల్ జిల్లా కార్యదర్శి గజ్జెల సదయ్య,సీనియర్ నాయకులు నాంపెల్లి రవీందర్,మహిళా మండల నాయకురాలు తీగల సునీత గౌడ్,కొత్తపెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లతిగల రవి,సిపిఐ పార్టీ జిల్లా నాయకులు ఆరెల్లి రవి,తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దిలీప్ రాజ్ ఆర్థిక సహాయం

### బాధిత కుటుంబానికి అండగా ఉంటా



నమస్తే హైదరాబాద్ : :బాధిత కుటుంబానికి యువజన కాంగ్రెస్ వరంగల్ అర్బన్ జిల్లా అధ్యక్షుడు దిలీప్ రాజ్ ఆర్థిక సహాయం అందజేశారు.వర్దన్నపేట మండలంలోని నల్లబెల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు గీత కార్మికుడు ముంజల అనిల్ గౌడ్ ఇటీవల మరణించగా బుధవారం నిర్వహించిన దశదిన కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ వరంగల్ అర్బన్ జిల్లా అధ్యక్షుడు దిలీప్ రాజ్ పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు.ఈ సందర్భంగా దిలీప్ రాజ్ మాట్లాడుతూ అనిల్ కుటుంబానికి అన్ని విధాల తోడుంటానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు తాటికాయల దిలీప్,వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు బిర్రు రాజు,ఇల్లంద మార్కెట్ డైరెక్టర్ మల్యాల దేవేందర్,నల్లబెల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకులు జక్కి గోపాల్,మరుపట్ల ప్రశాంత్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బిర్రు యాకయ్య, కుమార్,వెంకన్న,సదానందం,కర్ర హరీష్ రెడ్డి,కత్తి సుధీర్,కట్కూరి రేవంత్,బాస్కె ప్రణయ్,జట్టి యుగేందర్,రాకేష్ యాదవ్,యూత్ కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నూతన ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ కు ఎంపీ రవిచంద్ర శుభాకాంక్షలు



నమస్తే హైదరాబాద్ : :బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర శాసనమండలి సభ్యులుగా ప్రమాణం చేసిన డాక్టర్ దాసోజు శ్రవణ్ కుమార్ కు హృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపారు.శాసనమండలికి ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికైన బీఆర్ఎస్ నాయకులు,ప్రముఖ రాజకీయ విశ్లేషకులు శ్రవణ్ బుధవారం లెజిస్లేటివ్ కౌన్సిల్ లోని చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఛాంబర్ లో పదవీ ప్రమాణం చేశారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర ఎమ్మెల్సీ శ్రవణ్ కు పుష్పగుచ్ఛమిచ్చి శాలువాతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## భారత రాజ్యాంగాన్ని విచ్చిన్నం చేయడానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలి -పానుగంటి నరసింహారెడ్డి






నాగారం నమస్తే హైదరాబాద్: (ఏప్రిల్ 16 )
భారత రాజ్యాంగాన్ని విచ్చిన్నం చేయడానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలని జై బాపు జై భీమ్ జై సంవిధాన్ మండల కోఆర్డినేటర్ పానుగంటి నరసింహారెడ్డి అన్నారు.ఏఐసీసీ పిలుపు మేరకు భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి,తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని మామిడాల గ్రామంలో జై బాపు జై భీమ్ జై సంవిధన్ కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తొడుసు లింగయ్య ఆధ్వర్యంలో మండల కోఆర్డినేటర్ పానుగంటి నరసింహారెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ ర్యాలీని ప్రారంభించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని , రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎంతో శ్రమకోర్చి రచించిన రాజ్యాంగంతోనే బడుగు బలహీన వర్గాలకు ప్రయోజనాలు దక్కుతున్నాయని అన్నారు. ప్రపంచ దేశాలకు దిక్సూచిగా నిలిచిన భారత రాజ్యాంగాన్ని కేంద్రంలోని బీజేపీ విచ్ఛిన్నం చేయడానికి కుట్ర పన్నుతోందని, రాజ్యాంగం ద్వార సంక్రమించిన ప్రజాస్వామ్య వ్యవస్థ పరిరక్షణే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు,జిల్లా నాయకులు జాజుల వీరయ్య, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆకుల ప్రతాప్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ యానాల ఇంద్రసేనారెడ్డి , తిరుమలగిరి మార్కెట్ డైరెక్టర్ జంపాల రవి,మండల సీనియర్ నాయకులు పసుపులేటి వెంకటరెడ్డి, మామిడిపల్లి మాజీ సర్పంచ్ మొలకపురి పుల్లయ్య, మాజీ ఉప సర్పంచ్ దాసరి అవిలయ్య, మంగదుడ్ల దశరథ, భయం వెంకన్న, కరుణాకర్,మదార్, సుదర్శన్, కరుణాకర్, రంగు నరేష్, పాల్వాయి పరశురాములు, దారం రమేష్,పడిశాల సురేష్,పెద్ద సతీష్, కనుకు లింగయ్య,సొనబోన నరసింహ, మందుల వెంకన్న, గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ను అవమానించిన బండి రమేష్ తక్షణమే క్షమాపణ చెప్పాలి





నమస్తే హైదరాబాద్ (కూకట్ పల్లి):కూకట్పల్లి నియోజకవర్గం దయార్గూడ గ్రామంలో దేవుడిలా ప్రతిరోజూ పూజించే మాన్య డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అంబేద్కర్ జయంతి రోజు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్ తీవ్రంగా అవమానించారనీ ఆరోపించారు. అంబేద్కర్ జయంతి నాడు బగ్గీ గుర్రపు బండిలో బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటం ఊరేగింపు చేయగా అక్కడి కాంగ్రెస్ నాయకుల అత్యుత్సాహం బండి రమేష్ అవివేకం తోడై ర్యాలీలోని గుర్రపు బగ్గీలో అంబేద్కర్ చిత్రపటం కనిపించకుండా ఆయన స్థానంలో బండి రమేష్ ఎక్కి కూర్చొని కాలుమీద కాలు వేసుకొని ఫోటోలు దిగడం నిస్సందేహంగా అంబేద్కర్ అవమానించడమే అని అణగారిన వర్గాలకు ఆశాజ్యోతిగా నిలిచిన అంబేద్కర్ జయంతి నాడు "జై భీమ్ ల " సాక్షిగా ఓ అగ్రవర్ణ నాయకుడు దురహంకారంతో పెత్తందారీ పోకడలతో అవమానపరిచినా చూస్తూ ఫోటోలు తీస్తూ సంబరపడ్డ దళిత వర్గాల నాయకులు నిజంగా సిగ్గుతో తలదించుకోవాలనీ దేశోద్ధారకుల పట్ల ఆయనకున్న "అజ్ఞానానికి అద్దం పడుతుందనీ ఎద్దేవా చేశారు .ఇంత ఘోర తప్పిదానికి పాల్పడిన బండి రమేష్ తక్షణమే క్షమాపణ చెప్పాలనీ కూకట్పల్లి ఆల్ పార్టీ నాయకులు, దళిత ఐక్య వేదిక వారు కలిసి వచ్చి కూకట్పల్లి వై జంక్షన్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి వినతి పత్రాన్ని అందజేసి జరిగిన ఘోర అవమానానికి తక్షణమే బండి రమేష్ బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలి అని అంతే మాత్రమే కాకుండా రమేష్ సహకరిస్తూ వత్తాసు పలుకుతున్న దళిత నాయకులు కూడా క్షమాపణలు కోరాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో దళిత ఐక్య వేదిక సెంట్రల్ కమిటీ ప్రెసిడెంట్ ఎడ్ల ప్రభాకర్, ఎంఐఎం నాయకులు మహంకాళి శంకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడ్ల కవిత, కూకట్పల్లి నియోజకవర్గ ఎస్సి సెల్ అధ్యక్షులు బొట్టు విష్ణు, బిజెపి నాయకులు శ్రీనివాస్ గౌడ్, ఎలగల సాయి, ఎమ్మార్పీఎస్ ఇంచార్జి ముత్యపాగా శ్రీనివాస్, మాల మహానాడు అధ్యక్షులు పబ్బతి కృష్ణ, ఫతేనగర్ నాయకులు బడోల్ల నాగేష్, శారద మరియు దళిత నాయకులు, అంబేద్కర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్):దేవరుప్పుల మండలం కామారెడ్డి గూడెం గ్రామానికి చెందిన బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చింత రవి,ఐలమ్మ కుమారుడు ఉపేందర్,అనూష వివాహం భార్గవి గార్డెన్స్ లో అంగరంగ వైభవంగా ఘనంగా జరిగిన వివాహానికి హాజరై నూతన వధూవరులను అక్షంతలతో ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. మరియు మన్ పహాడ్ గ్రామానికి చెందిన బస్వ శ్రీనివాస్,పద్మ కూతురు ప్రతిమ,అనిల్ వివాహం అక్షర గార్డెన్స్ లో జరుగగా. ఈ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వారితో పాటు.జిల్లా నాయకులు పల్లా సుందర్ రాం రెడ్డి.మండల పార్టీ అధ్యక్షులు తీగల దయాకర్. మాజీ అధ్యక్షులు బస్వమల్లేశం. మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి. మండల నాయకులు కూతాటి నరసింహులు,కోతి ప్రవీణ్, గడ్డం రాజు,వర్రె మధు బిల్ల యాదవరెడ్డి,చింత సోమయ్య. శ్రీనివాస్, దామెర బిక్షపతి, బస్వ సోమనర్సయ్య,యువజన నాయకులు చింత పరశురాములు, గుండె రమేష్,నలుగురి పరుశరాములు, చింత నరేందర్,ప్రవీణ్ ,శ్రీరామ్,జలగంనరేష్, మహేందర్,శేఖర్. అరుణ్ తదితరులు. కార్యక్రమంలో, పాల్గొన్నారు.

# విద్యార్థులు పారిశ్రామికవేతలుగా కావడానికి కళాశాలు కృషి చేయాలి - సీఈవో జోగిందర్ తనికెళ్ళ






**కీసర ఏప్రిల్ 16 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, కీసర మండలం భోగారంలోని హెూలీమేరీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కాలేజీలో ఏర్పాటు చేసిన ఎంటర్ప్రెన్యూర్షిప్ డెవలప్మెంట్ సెల్ (ఈ డి సి) ప్రారంభోత్సవ కార్యక్రమంలో టీవర్క్స్ సీఈవో జోగిందర్ తనికెళ్ల ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జాతీయ చిన్న పరిశ్రమల సంస్థ సాంకేతిక సేవల కేంద్రం జనరల్ మేనేజర్ సుబ్రమణి మాట్లాడుతూ యువతలో అంతర్లీనంగా ఉండే శక్తిసామర్థ్యాలను కాలేజీ సిబ్బంది వెలికి తీయాలన్నారు. గౌరవ అతిథులుగా పాల్గొన్న ఆలిండియా రొబోటిక్స్ అసోసియేషన్ ఛైర్మన్ పి.ఎస్.వి.కిషన్, గామ్లా బయోస్పేసెస్ వ్యవస్థాపక డైరెక్టర్ రోహిత్ పద్యాల్, నెబెల్ స్టూడియోస్ సీఈవో అబ్రార్ అహ్మద్, ఆక్టోపస్ సీఈవో రాహుల్ రెడ్డి తమ అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. విద్యార్థులు కొత్తగా ఆలోచిస్తే మెరుగైన భవిష్యత్తు ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో హెూలిమేరీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ వ్యవస్థాపక ఛైర్మన్ అరిమంద వరప్రసాద్ రెడ్డి, కార్యదర్శి విజయ సారథి రెడ్డి, ఛైర్మన్ సిద్ధార్థరెడ్డి, ప్రిన్సిపాల్ జె.బి.వి. సుబ్రహ్మణ్యం, ఈడీసీ సెల్ కోఆర్డినేటర్ సామ్సన్, తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తి నియోజకవర్గం నా సొంత ఇలాక...

- అభివృద్ధి చేయడం నా బాధ్యత
- ఇప్పటికీ నియోజకవర్గానికి 450 కోట్ల నిధులు తెచ్చా
- ఆరు మండలాలు కాంగ్రెస్ కంచు కోటలు
- ఊసరవెల్లి రాజకీయాలు ఇక్కడ పనిచేయవు
- మా విషయంలో చిల్లర ప్రచారాలు మానుకో.. ఖబర్దార్ ఎర్రబెల్లి
- పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి
- ఎర్రబెల్లి నిన్న మళ్ళీ చిత్తుచిత్తుగా ఓడిస్తాం.. ఝాన్సీ రెడ్డి





**నమస్తే హైదరాబాద్ :** పాలకుర్తి నియోజకవర్గం నా సొంత ఇలాక.. ఇక్కడ ఊసరవెల్లి నాయకులు చిల్లర రాజకీయాలు చేస్తే సహించేది లేదని పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం పాలకుర్తి నియోజకవర్గంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... అభివృద్ధి చేస్తాను అని మాటిచ్చా ఇచ్చిన మాటకు ఇప్పటికి కట్టుబడి ఉన్న అని తెలిపారు. మా విషయంలో చిందర ప్రచారాలు చేస్తే తగిన గుణపాఠం చెపుతామని ఇప్పటికైనా ప్రచారాలు మానుకోవాలని హితోపలికారు. ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టినాటి నుండి నేటి వరకు 450 కోట్ల నిధులు తీసుకువచ్చి నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటుపడుతున్నానని తెలిపారు. పాలకుర్తిలోని 50 పడకల ఆసుపత్రిని అప్గ్రేడ్ చేయడంతో పాటు, రాయపర్తిని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు నిధులు కేటాయించామని చెప్పారు. పెద్దవంగారాలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో ఉండటం వల్ల, వాటికి స్వంత భవనాలు నిర్మించేందుకు చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. జరుగుతున్న అభివృద్ధిని చూసి గత నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని దుయ్యబట్టారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గతంలో మీరు చేసిన అభివృద్ధి నీలి నీడల వంటివి నేను చేస్తున్న అభివృద్ధి గురించి ప్రజానీకానికి తెలుసు అని వ్యాఖ్యానించారు. చెన్నూరు రిజర్వాయర్ అంశంపై చర్చకు సిద్ధమా ఎర్రబెల్లి అంటూ ఘాటుగా స్పందించారు. చెన్నూరు రిజర్వాయర్ అంశంపై చర్చకు ఎర్రబెల్లి ముందుకు రావాలని సవాల్ విసిరారు. స్థానిక ఎన్నికల్లో ఎర్రబెల్లిని చిత్తుచిత్తుగా ఓడిస్తాం: ఝాన్సీ రెడ్డి రానున్న స్థానిక ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీని ప్రతి గ్రామంలో చిత్తుచిత్తుగా ఓడిస్తామని పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి ఎర్రబెల్లి దయాకర్ రావుకు భవిష్యత్తును సూచించారు. వాళ్ళు గుర్తు నియోజకవర్గం అభివృద్ధి తమ కర్తవ్యం అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీని తక్కువ అంచనా వేస్తే ఏం జరుగుతుందో ఎర్రబెల్లి గుర్తుకు చేసుకోవాలన్నారు. పాలకుర్తి ప్రజల పట్ల తమకు ఎనలేని ప్రేమ ఉందని ఇప్పటికీ వారికి రుణపడి ఉంటామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఒకే ఏడాదిలో బీఆర్ఎస్ నేతలకు నిద్ర పట్టడం లేదని విమర్శించారు. పాలకుర్తిలో ప్రజలకు స్వతంత్రం వచ్చినట్లుందని వ్యాఖ్యానించారు. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని ఓడించడం ఖాయమని చెప్పారు. ఎర్రబెల్లి పాలకుర్తిలో దోచుకొని, ఆస్తులను అమెరికాలో దాచి పెట్టాడని ఆరోపించారు. కుటుంబ వ్యవహారాల్లో మహిళలపై దయాకర్ రావు చేసిన వ్యాఖ్యలపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎర్రబెల్లి తయారు చేసిన కోవర్టులను అంతు చూస్తాం అంటూ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్పర్సన్ లావుడ్య మంజుల, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, జాటోతు హమ్యా నాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్, ధారావత్ సురేష్ నాయక్, నల్ల శ్రీరామ్, నాయకులు నెమురుగొమ్ముల ప్రవీణ్ రావు, ముత్తినేని సోమేశ్వరరావు, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, నాయకులు వీరమనేని యాకాంతరావు, బిల్లా సుధీర్రెడ్డి, చిలువేరు కృష్ణమూర్తి,హెూ రాజేష్ నాయక్,హెూ బొమ్మగాని భాస్కర్, ఎండి మదర్, కమ్మగాని నాగన్న, పెనుగొండ రమేష్ లతోపాటు అనుబంధ సంఘాల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# పీవీపీ అంజనీ కుమారికి జాతీయ నంది అవార్డు

- వరుసగా రెండవసారి దక్కడం అదృష్టంగా భావిస్తున్నా
- అవార్డులు మరింత బాధ్యతను పెంచుతాయి

**నమస్తే హైదరాబాద్ :** :ప్రముఖ సామాజిక వేత్త,సీ.ఎస్.సి కోర్టు హైదరాబాద్ సీనియర్ సూపరింటెండెంట్ పీవీపీ అంజనీ కుమారికి అత్యంత ప్రతిష్టాత్మకమైన నంది జాతీయ స్థాయి అవార్డు లభించింది. హైదరాబాద్ త్యాగరాయ గాన సభ ప్రధాన వేదికలో శిఖరం ఆర్ట్స్ థియేటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ ఉగాది నంది పురస్కారాలు సందర్భంగా సమాజ సేవలో, విద్యార్థులకు ఆమె చేస్తున్న సేవా కార్యక్రమాలు భాగంగా రెండు తెలుగు రాష్ట్రాలకు సంబంధించి సామాజిక వేత్త పీవీపీ అంజనీ కుమారికి నంది జాతీయ స్థాయి అవార్డును అందజేశారు. శిఖరం ఆర్ట్స్ థియేటర్ అధినేత జి కృష్ణ సాహిత్య,సేవ,సాంస్కృతిక రంగాలలో,సమాజ సేవలో తమ వంతు కృషి చేస్తున్న ప్రముఖులకు జాతీయ ఉత్తమ నంది అవార్డ్స్ ప్రకటించారు. అవార్డ్స్ తీసుకున్న వారిలో ప్రముఖ కవయిత్రి డాక్టర్ ముక్తావి దేవి,ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన డాక్టర్ నృత్య గురువు ఏలేశ్వరపు చలపతి శాస్త్రి జీవన సాఫల్య జాతీయ నంది అవార్డు అందుకున్నారు. అదేవిదంగా జాతీయ నంది అవార్డ్స్ దక్కిన వారిలో హిందీ పండిట్,అనేక సేవ కార్యక్రమాలు చేస్తూ నెల్లూరు జిల్లాలోనే ఉత్తమ ఉపాధ్యాయినిగా సాగుతున్న కామంచి శారద,హైదరాబాద్ కు చెందిన రిటైర్డ్ హెడ్మాస్టర్,కవి రచయిత్రి,సినీ గేయ రచయిత, విమర్శకులు బుక్కపట్నం రమాదేవి,కూచిపూడి నాట్య గురువులు కళ్యాణి భవ్య సాయి,శేష భట్నాకర్ రంజిత చార్య,శ్వేత,వసుమతి పరకాల, శైలజ,వద్రాణం,బాల బాలలు మిస్టర్ విజువల మహంతి నాయుడు,మిస్టర్ ఉప్పల పవన్ రాజ్, సామాజికవేత్త ఆంధ్ర ప్రదేశ్ విజయనగరం చెందిన గ్రంధి కృష్ణమూర్తి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పు సత్యనారాయణ,విశిష్ట,ఆత్మీయ అతిధులుగా దైవాజ్ఞ శర్మ,డైరెక్టర్ ఆఫ్ కథక్ మహారాజ్ అంజి బాబు,కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి,తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అంజనీ కుమారి మాట్లాడుతూ అవార్డ్స్ తీసు కోవడం చాలా సంతోషంగా ఉందని,ఈ అవార్డ్స్ మాకు మా బాధ్యతలను ఇంకా మెరుగుపరచుకోవడానికి సమాజం పట్ల వివిధ రంగాలలో చేస్తున్న కృషిని ఇంకా మెరుగుపరుచుకోవడానికి అవార్డ్స్ అనేవి నేటి సమాజానికి చాలా అవసరమన్నారు. ఈ జాతీయ నంది అవార్డు శిఖరం ఆర్ట్స్ థియేటర్ వారు వరుసగా రెండవసారి ప్రధానం చేయడం జరిగిందని,సమాజం పట్ల మా బాధ్యత భద్రత ఇంకా మెరుగుపరుచుకోవడానికి తోడ్పడుతుంది అన్నారు.






# కోనో కార్పస్ మొక్కలు నాటొద్దు.

కోనో కార్పస్ మొక్కలపై ప్రజల్లో రోజురోజుకు పెరిగిపోతున్న అపోహలతో కీలక నిర్ణయం తీసుకుంది కేంద్ర ప్రభుత్వం. కొత్తగా నాటోద్దు.. ఉన్నవి నరకొద్దంటూ ఆదేశాలు జారీ చేసినట్లు జీహెచ్ఎంసీ %ఖదీణ% అడిషనల్ కమిషనర్ సుభద్ర చెప్పారు. కోనో కార్పస్ చెట్లపై అపోహలొద్దని.. కోనో కార్పస్ చెట్లను నరికితే చర్యలు తీసుకుంటామని వార్నింగ్ ఇచ్చారు. ఏ చెట్టును తొలగించాలన్నా %చీూజ% తీసుకోవాలి.. అలా కాకుండా ఇష్టం వచ్చినట్లు తొలగిస్తే చర్యలు తప్పవంటూ వార్నింగ్ ఇచ్చారు జీహెచ్ఎంసీ %ఖదీణ% అడిషనల్ కమిషనర్ సుభద్ర. ఎక్కడైనా ఏదైన ఇబ్బందులు తలెత్తితే జీహెచ్ఎంసీ అధికారులకు సమాచారం ఇస్తే చర్యలు చేపడతామన్నారు. ఇదీలా ఉంటే కోనో కార్పస్ చెట్లు కొంతమంది వెరీ గుడ్ అంటే.. మరికొంతమంది ప్రాణానికే ప్రమాదమని చెప్తున్నారు. ఫైనల్గా ఆస్తమా వస్తుందనే ప్రచారంలో కొంత నిజం ఉన్నా.. ఇది అన్ని మొక్కలకూ వర్తిస్తుందంటున్నారు సీసీఎంబీ మాజీ డైరెక్టర్ మోహన్రావు. కోనోకార్పస్తో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయన్నారు. కోనోకార్పస్ ఆకులను మేకలకు పెడితే పాల ఉత్పత్తి 20శాతం పెరిగినట్టు అధ్యయనాల్లో తేలిందన్నారు. ఏడారిలో అయినా, నీళ్లు లేకపోయినా ఇవి బతుకగలవన్నారు. కోనో కార్పస్ మొక్కలతో పర్యావరణ పరిరక్షణ అవుతందంటోంది జన చైతన్య వేదిక.

## ఈ నెల 27న బిఆర్ఎస్ రజితోత్సవ సభను విజయవంతం చేయాలి...

### బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బొట్ల,యాదయ్య




**నమస్తే హైదరాబాద్ :** మోటకొండూర్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బొట్ల యాదయ్య విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆలేరు మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆదేశాల మేరకు చలో వరంగల్ ఈనెల 27 న వరంగల్ లో జరిగే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని కోరారు.
మోటకొండూరు మండల కేంద్రంలో 19 తేదీన శనివారం రోజు 10 గంటలకు మహాలక్ష్మి గార్డెన్ లో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పన్నాల అంజి రెడ్డి మోటకొండూర్ టౌన్ యూత్ అధ్యక్షులు బొట్ల మహేష్ ఆలేరు నియోజకవర్గ యువజన ప్రధాన కార్యదర్శి జీవలికపల్లి వెంకటేష్ నియోజకవర్గ యువజన ఉపాధ్యక్షులు నల్ల జాంగిర్ టిఆర్ఎస్ మండల నాయకులు బోలగాని లక్ష్మీనారాయణ పోతుకంటి బిక్షపతి రేగు చంద్రం బొట్ల ప్రశాంత్ వంగపల్లి నరేష్ కొల్లూరి రాజు రేగు అయిలయ్య నాంపల్లి భాను కొల్లూరు రాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ హుండీ లెక్కింపు



**నమస్తే హైదరాబాద్ :** శ్రీ కోదండ రామాలయం బెల్లంపల్లి టెంపుల్లో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం సందర్భంగా భక్తులు వేసినటువంటి కానుకలను ఈరోజు అనగా బుధవారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా దేవాదాయ శాఖ పరిశీలకుడు రంగురవి కిషన్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించబడినవి. హుండీలో వచ్చిన కానుకల వివరాలు అక్షరాల అరవై ఒక్క వేయి ఒక్క వంద ఆరు రూపాయలు(61106/- )వచ్చిన్నటుగా నిర్ధారించారు. ఇట్టి హుండీ యందు మిశ్రమ బంగారం కానీ మిశ్రమ వెండి గాని విదేశీ కరెన్సీ గాని ఎలాంటివి రాలేదని తెలిపారు. అనంతరం యధావిధి హుండీలను సీలు వేసి మరల యద స్థానంలో ఉంచడం జరిగినది, హుండీ లెక్కింపునకు రామాలయం ఈవో రవికుమార్,గంగపురి ఈవో బాపురెడ్డి, ఇస్గాం ఈవో వేణుగోపాల గుప్తా,బెల్లంపల్లి రామాలయం ప్రధాన అర్చకులు వేణుగోపాల చారి, రామకృష్ణ చారి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ రజితోత్సవ సభను విజయవంతం చేయాలి

**నమస్తే హైదరాబాద్ :**
ఈనెల 27న వరంగల్లో నిర్వహిస్తున్న బీఆర్ఎస్ పార్టీ రజితోత్సవ సభను విజయవంతం చేయాలని మాజీ డి సి సి బి చైర్మన్ గొంగిడి మహేందర్రెడ్డి అన్నారు .బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బీఆర్ఎస్ జండాను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ వరంగల్ లో నిర్వహిస్తున్న రజితోత్సవ సభకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకుడు కల్లూరి రామచంద్రారెడ్డి ,మాజీ ఎంపీపీలు బబ్బురి రవీంద్రనాథ్ గౌడ్, గజం ఉప్పలయ్య ,నాయకులు సాగర్ల పరమేష్ యాదవ్, భూక్య రవీందర్ నాయక్, పోగుల




ఆంజనేయులు, పలుగుల నవీన్ కుమార్, కొండ్ర ముత్యాలు, నల్ల శ్రీకాంత్, గిద్దె కరుణాకర్, మహిళా విభాగము మండల అధ్యక్షురాలు గోనె శోభ, మాజీ సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు, , కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్థిక చేయూతను అందించిన స్నేహితులు.....

## 30 వేల రూపాయలు అందజేత...



**నమస్తే హైదరాబాద్ :** మోటకొండూర్ మండలం గ్రామం వర్టూరు నివాసి అయినటువంటి పల్లె పరమేష్ సతీమణి అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న( 2002- 2003) బ్యాచ్ చిన్ననాటి స్నేహితులు వారి కుటుంబాన్ని పరామర్శించి 30 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో బొట్ల, శ్రీనివాస్ బొలగాని, శ్రీధర్ మల్లిపెద్ది, సంజీవరెడ్డి వంగపల్లి, దయాకర్ సూరపంగా,శ్రీకాంత్ గాజుల, భాను భువనగిరి, నర్సింగరావు బొట్ల, తిరుమలేష్ పల్లె, మధు మొగిలిపాక ,మధు పాల్గొన్నారు.

## మోట కొండూరు లో దాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభం

### పాల్గొన్న ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య రెడ్డి



**నమస్తే హైదరాబాద్ :**
మోటకొండూరు మండలంలోని ఇక్కుర్తి, దిలావర్పూర్ ,కాటేపల్లి ,కొండాపూర్, కదిరి గూడెం గ్రామాలలోని ఐ కె పి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య రెడ్డి ప్రారంభించారు.
ఈ సందర్భంగా చైర్మన్ చైతన్య రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం కనీస మద్దతు ధర కల్పిస్తూ రైతులు దాన్యము అమ్మిన వెంటనే రైతుల ఖాతాలో పడే విధంగా చర్యలు తీసుకొంటుంది. ఎవ్వరు కూడా దళారులకు తక్కువ ధరకు అమ్మి నష్టపోవద్దని, అందరు కూడా ఐకేపీ సెంటర్స్ లోనే ధాన్యమును అమ్మాలని అన్నారు,
ఈ కార్యక్రమంలో ఆలేరు ఏ ఎం సి వైస్ చైర్మన్ మదార్ గౌడ్, మోటకొండూరు ఎంపీడీఓ ఇందిర, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గంగాపురం మల్లేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుని రఘునాథ రాజ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు యేల్లేంల సంజీవరెడ్డి, కాంగ్రెస్ మహిళా మండల అధ్యక్షురాలు బోయిన ఝాన్సీ,ఏపీఎం సత్యనారాయణ ,ఆర్ ఐ రామారావు , మండల సమాఖ్య అధ్యక్షురాలు కవిత ,సీసీలు మల్లేష్ ,సంతోష గారు,ఏఈవో లు,ఆయా గ్రామ సంఘాల అధ్యక్షులు,వివోఏలు ఐకెపి కొనుగోలు కేంద్రాల కమిటీ మెంబర్స్ రైతులు పాల్గొన్నారు.

## మోటకొండూర్ మండలంలో ఐకెపి వరి దాన్యం కేంద్రాల ప్రారంభం...



**నమస్తే హైదరాబాద్ :** మోటకొండూరు మండలంలోని ఇక్కుర్తి,దిలావర్పూర్ ,కాటేపల్లి కొండాపూర్, కదిరేని గూడెం గ్రామాల్లోని ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య రెడ్డి ప్రారంభించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం కనీస మద్దతు ధర కల్పిస్తూ ధాన్యం అమ్మిన వెంటనే రైతుల ఖాతాలో డబ్బులు పడే విధంగా చర్యలు తీసుకొంటుంది. ఎవ్వరు కూడా దళారులకు తక్కువ ధరకు అమ్మి నష్టపోవద్దని, అందరు కూడా ఐకెపి సెంటర్లోనే ధాన్యమును అమ్మాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ వైస్ చైర్మన్ మదార్ గౌడ్ , మోటకొండూరు ఎంపీడీవో ఇందిర, ఏపియం సత్యనారాయణ , ఆర్ ఐ రామారావు ,మండల సమాఖ్య అధ్యక్షురాలు కవిత , సీసీలు మల్లేష్ ,సంతోష , ఏఈఓ, ఆయాగ్రామాల సంఘాల అధ్యక్షులు,వివోఏలు ఐకెపి కొనుగోలు కేంద్రాల కమిటీ మెంబర్స్ రైతులు పాల్గొన్నారు.


## ఎన్సిసి అడ్వెంచర్స్ క్యాంప్ మరియు కోర్స్ పూర్తిచేసిన ఎన్సిసి అధికారి దూడల వెంకటేశ్.

**నమస్తే హైదరాబాద్ :**
ఈనెల ఆరవ తేదీ నుండి 16వ తేదీ వరకు హిమాచల్ ప్రదేశ్ లోని కుల్లు జిల్లా మనాలి లోని %ూదీ౬×ూూవీ% (అటల్ బిహారీ వాజ్పేయి ఇనిస్టిట్యూట్ ఆఫ్ మౌంటనీరింగ్ అలైడ్ స్పోర్ట్స్) లో జరిగే ఆలిండియా అడ్వెంచర్స్ క్యాంప్ మరియు కోర్సు కు తెలంగాణ నుండి ఎంపికైన స్థానిక ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్సిసి అధికారి దూడల వెంకటేష్ ఆ క్యాంపులోని అడ్వెంచర్స్ అండ్ మౌంటనీరింగ్ కోర్సుని విజయవంతంగా పూర్తి చేశారు. కోర్సులో భాగంగా బేసిక్ మౌంటనీరింగ్, నేచురల్ రాక్ క్లైమ్బింగ్, రివర్ క్రాసింగ్,ఆ ప్రాంతాలలోని అత్యంత ఎత్తయిన పర్వతాల పైకి ట్రెక్కింగ్ తదితర విభాగాలలో పాల్గొని పూర్తి చేయడం జరిగింది. ఈ కోర్సు లో అత్యంత కఠినమైన 6398 అడుగుల ఎత్తులోవున్న మనాలి నుండి 8440 అడుగులలో 13 కి.మీ లో ఉన్న సోలాంగ్ వ్యాలీ వరకు జరిగిన ట్రెక్కింగ్ మరియు



సోలాంగ్ వ్యాలీ నుండి 10500 అడుగుల ఎత్తులో ఉన్న అక్కడి మంచు పర్వతాల ఎత్తుకు చేరుకొని అత్యంత కఠినమైన దారుల్లో కిందకు చేరుకునే సాహసోపేతమైన ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేశారు. అదేవిధంగా తాళ్ల సహాయంతో నదులను దాటడం, కొండలను ఎక్కడం దిగడం లాంటి ఎన్నో కఠినమైన ప్రక్రియలను పూర్తి చేసిన వెంకటేష్ ఇనిస్టిట్యూట్ సీనియర్ డైరెక్టర్ గౌతమ్ ఠాకూర్ నుండి బ్యాడ్జి ని పొందారు. అల్ ఇండియా నుండి వందమంది కాడెట్లు మరియు ఇద్దరు ఎన్సీసి అధికారుల బృందం ఈ కోర్స్ కి ఎంపికయ్యి కోర్స్ ని విజయవంతంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా పదవ తెలంగాణ బెటాలియన్ అధికారులు ఎన్సీసి అధికారి దూడల వెంకటేశ్ ని అభినందించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన తక్కళ్లపెల్లి రవీందర్ రావు




నమస్తే హైదరాబాద్ :రానాపురం మండలం లోని గొల్లగూడెం తండా మూడు సరోజన – యాకుబ్ గార్ల కూతురు అర్పినా –సునీల్ గార్ల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి తక్కళ్లపెల్లి రవీందర్ రావు గారి వారితో పాటు కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు పరిటాల నాగేశ్వరావు, పొదుపుగంటి మధు,పల్స రమేష్,శ్రీశైలం,ఖాదర్ పాషా, గొల్లగూడెం తండా నాయకులు గుగులోత్ కిషన్ నాయక్,బాధవత్ రవి,మూడు అజిత్,గుగులోత్ హాచ్య, గుగులోత్ సొమ్లా,బానోతు కళ్యాణ్,బానోతు నరేష్ తదితరులు పాల్గొన్నారు..


## ఆలేరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిని సన్మానించిన గంగదారి సుధీర్ కుమార్.



నమస్తే హైదరాబాద్ :
ఆలేర్ కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికల్లో విజయం సాధించి, నూతన అధ్యక్షుడిగా స్థానిక దినేష్ గార్డెన్లో ప్రమాణ స్వీకారం చేసిన మిరియాల వనమరాజుని సాయిగూడెం బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు గంగదారి సుధీర్ కుమార్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పట్టు శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

## పశువుల మేత పొలాల్లో అగ్ని ప్రమాదం.





నమస్తే హైదరాబాద్ :
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం సాయి గూడెం గ్రామంలో దుర్గమ్మ గుడి ఎదురుగా ఉన్న పశు వుల మేత పొలంలో బుధవారం సాయంత్రం రెండు గంటల సమయంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దట్టమైన పొగలు అలుముకోవడంతో ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. స్థానికుల సమాచారం మేరకు ఎలాంటి ప్రాణనష్టం ఆస్తి నష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## అసెంబ్లీ ఎన్నికల్లో వికలాంగులకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చాలి...

నమస్తే హైదరాబాద్ :
స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించడంతోపాటు అసెంబ్లీ ఎన్నికల్లో వికలాంగులకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత గ్రామం కొండారెడ్డిపల్లి నుంచి ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ వరకు వందలాది మంది వికలాంగులతో పాదయాత్ర నిర్వహిస్తామని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ వెల్లడి రాజకీయ రిజర్వేషన్ కల్పించేంతవరకు రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తమ పోరాటాలను ఉధృతం చేస్తామని స్పష్టీకరణలి

స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు జనాభా దామాషా ప్రకారం రాజకీయ రిజర్వేషన్ కల్పించడంతోపాటు అసెంబ్లీ ఎన్నికల్లో వికలాంగులకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత గ్రామం కొండారెడ్డిపల్లి నుంచి ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ వరకు వందలాది మంది వికలాంగులతో త్వరలోనే పాదయాత్ర నిర్వహిస్తామని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా ఆత్మకూరు ఎస్ మండలం కందగట్లలో సంఘం జిల్లా అధ్యక్షుడు గోగుల శేఖర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సంఘం మండలం ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికల ముందు అనేక వేదికల్లో అనేక బహిరంగ సభల్లో వికలాంగుల పెన్షన్ ను అధికారంలోకి వచ్చిన అదే నెల నుంచి 6000 పెంచుతామని ఆర్టీసీలో వికలాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని వికలాంగుల సంక్షేమ శాఖను మహిళా శిశు సంక్షేమ శాఖ నుంచి వేరుచేసి ప్రత్యేక శాఖగా గుర్తించి ప్రత్యేక అధికారులను నియమిస్తామని రాష్ట్రంలో వికలాంగుల బ్యాక్లాగ్ ఉద్యోగాలను భర్తీ చేస్తామని ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ కల్పిస్తామని అనేక హామీలు ఇచ్చి వికలాంగుల సమాజాన్ని మాయమాటలతో నమ్మించి వికలాంగుల ఓట్లను కొల్లగొట్టి ముఖ్యమంత్రిగా గద్దెనెక్కి తమ సమస్యల పరిష్కరించకుండా తమ వికలాంగుల సమాజాన్ని చిన్నచూపు చూస్తున్న ధోరణి తమను ఎంతో



ఆవేదనకు గురి చేస్తుందని ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ తమ %ూ×జజ% ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించేందుకు ముందుకు రాకుండా నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తుండటం తమను ఎంతగానో బాధిస్తుందని ఒకపక్క స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు వేగంగా చర్యలు తీసుకుంటున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్వతంత్ర భారత వనిలో ఏండ్ల తరబడి రాజ్యాధికారానికి దూరమై దుర్భర జీవితాలు గడుపుతున్న వికలాంగులకు స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ కల్పించేందుకు ముందుకు రాకుండా మీనమేషాలు లెక్కిస్తున్న తీరు అసెంబ్లీ ఎన్నికల సమయంలో చెప్పిన విధంగా నేటికీ వికలాంగుల పింఛను 6000 కు పెంచని తీరు ఆర్టీసీలో వికలాంగులకు ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించని తీరు వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా గుర్తించని తీరు వికలాంగుల బ్యాక్లాగ్ ఉద్యోగాలను భర్తీ చేయని తీరు తమ వికలాంగుల సమాజాన్ని తీవ్ర మనోవేదనకు గురి చేస్తున్నాయని ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన తీరు మార్చుకొని అసెంబ్లీ ఎన్నికల సమయంలో వికలాంగులకు ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చి స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు రాజకీయ అవకాశం కల్పించి రాజ్యాధికారంలో భాగ్యస్వామ్యం చేయాలని లేకుంటే భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి మోసపూరిత పాలనను నిరసిస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హక్కుల సాధన కోసం అసెంబ్లీ ఎన్నికల హామీల అమలు కోసం శాంతియుత మార్గంలో ఉద్యమం చేస్తున్న తమను అక్రమ అరెస్టులు అక్రమ నిర్బంధాలతో నిర్బంధించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రయత్నిస్తే భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు గోగుల శేఖర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు సంఘం జిల్లా యువజన విభాగం నాయకులు గుంటి శివకుమార్ సంఘం మండల నాయకులు ఆరూరి బాబు తురపాటి చిన్న వెంకన్న తురపాటి పెద్ద వెంకన్న మహిళా నాయకురాలు జక్కుల నరసమ్మ గోగుల కలమ్మ బీరెల్లి కలమ్మ శ్రీరాములు లింగయ్య మద్దెల గోపయ్య శ్రీరాముల నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఈడి ముసుగులో...ప్రతిపక్షాలపై ప్రధాని మోడీ ప్రతీకార చర్యలు

నమస్తే హైదరాబాద్ :
ఈడి ముసుగులో ప్రధాని నరేంద్ర మోడీ ప్రతిపక్ష పార్టీలపై ప్రతీకార చర్యలు చేపడుతున్నట్లు రాష్ట్ర యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ అంక్షారెడ్డి, గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ విమర్శించారు. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై ఈడి అక్రమంగా చార్జిషీట్ దాఖలు చేయడానికి నిరసిస్తూ గజ్వేల్ సమీకృత భవన సముదాయం వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ధర్నా నిర్వహించిన సందర్భంగా వారు మాట్లాడారు. అధికారం కోసం ప్రధాని నరేంద్ర మోడీ దుర్మార్గ చర్యలకు ఒడిగడుతున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర దర్యాప్తు సంస్థలను తన చెప్పు చేతల్లో ఉంచుకుంటూ నిర్వీర్యం చేస్తున్న ఆయనకు దేశ ప్రజలు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ముఖ్యంగా రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న ప్రధాని మోడీ ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతో
నిలదీస్తున్న ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీపై కక్ష తీర్చుకుంటున్నట్లు ఎద్దేవా చేశారు. అయితే 2012 లో అప్పటి బిజెపి ఎంపీ సుబ్రహ్మణ్యస్వామి ఫిర్యాదు చేయగా, 13 ఏండ్ల అనంతరం ఈ అంశాన్ని తెరపైకి తేవడంలో అంతర్యాన్ని అర్థం చేసుకోవచ్చని అన్నారు. అలాగే ఈనెల 25వ తేదీన నేషనల్ హెరాల్డ్ పత్రిక అంశంపై నిర్ణయం తీసుకుంటామని ప్రత్యేక కోర్టు ప్రకటించిన నాలుగు రోజుల్లోనే చార్జి షీట్ దాఖలు చేసి వేధింపులకు గురి చేయడం సహించరానిదని నిలదీశారు. దివంగత ప్రధాని జవహర్ లాల్ నెహు ఏర్పాటు చేసిన నేషనల్ హెరాల్డ్ పత్రికను అక్రమంగా సీజ్ చేయడంతో

### దుర్మార్గపు చర్యలకు పాల్పడుతున్న బిజెపి సర్కార్
### సమీకృత భవన సముదాయం వద్ద కాంగ్రెస్ శ్రేణుల ధర్నా




పాటు కేసులు బనాయిస్తే భయపడతారనుకోవడం వారి భ్రమే అవుతుందని స్పష్టం చేశారు. చట్టబద్ధ పాలన ముసుగులో ప్రధాని మోడీ తన అధికారాలను దుర్వినియోగం చేస్తుండగా, కులాలు, మతాలు, ప్రాంతాల పేరిట దేశంలో చిచ్చుపెడుతున్నట్లు విమర్శించారు. అయితే సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై అక్రమంగా బనాయిస్తున్న కేసులపై కాంగ్రెస్ పార్టీ న్యాయపోరాటం చేస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొనగారి రాజు, ప్రధాన కార్యదర్శి రాములు గౌడ్, జిల్లా మైనార్టీ సెల్ కాంగ్రెస్ బాధ్యులు సమీర్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, నియోజక వర్గ బాధ్యులు అజహర్, నేతలు సురేందర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, నర్సింహారెడ్డి, శివారెడ్డి, గుంటుకు శ్రీనివాస్, రమేష్ గౌడ్, గాడిపల్లి శ్రీనివాస్, యాదగిరి, నేత నాగరాజు, అంజద్, జగ్గయ్యగారి శేఖర్ గుప్త, చెప్యాల శేఖర్, సొక్క%శీ% సురేష్, దప్పు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉరుములు, మెరుపులతో ఈదురుగాలులు..

తూర్పు రాజస్థాన్, పశ్చిమ మధ్యప్రదేశ్, మరాత్వాడ, అంతర్గత కర్ణాటక, రాయలసీమ, తమిళనాడు మీదుగా మన్నార్ గల్ఫ్ వరకు దక్షిణ మధ్యప్రదేశ్.. దాని పరిసర ప్రాంతాలలో సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి కొనసాగుతోంది. తూర్పు మధ్యప్రదేశ్ వద్ద కేంద్రీకృతమైన ఉపరితల చక్రవాతపు ఆవర్తనం నుంచి మరాత్వాడ, ఉత్తర అంతర్గత కర్ణాటక మీదుగా దక్షిణ అంతర్గత కర్ణాటక వరకు సముద్రమట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తులో మరొక ద్రోణి కొనసాగుతోంది. బుధు, గురు, శుక్రవారాల్లో తెలంగాణలోని కొన్ని జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతో కూడిన మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉంది. గురువారం జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగాం, నాగర్ కర్నూల్ జిల్లాలలో అక్కడక్కడ మోస్తారు వర్షాలు కురిసే ఛాన్స్ ఉంది. గురువారం గరిష్టంగా మెదక్ లో 41.9 డిగ్రీలు, కనిష్టంగా భద్రాచలంలో 35.6 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది. బుధవారం నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్, రామగుండం, మహబూబ్ నగర్, ఖమ్మం, భద్రాచలం ప్రాంతాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

## సినిమా



# మీరు రోజూ పెరుగు తింటున్నారా..



వేసవికాలంలో చాలా మంది రోజూ పెరుగు తింటారు. ఇది శరీరానికి మంచిదా లేదా అన్న సందేహం చాలా మందిలో ఉంటుంది. దీని ప్రభావం ప్రతి ఒక్కరి ఆరోగ్య పరిస్థితిని బట్టి మారుతుంది. ప్రతి మనిషి శరీరంలో రుమాటిజం, పిత్తం, కఫం అనే మూడు దోషాలు ఉంటాయి. వీటి స్థితిని బట్టి పెరుగు తినడం మంచిదా చెడ్డదా అనేది నిర్ణయించవచ్చు. కొంతమందికి పెరుగు తింటే ఆరోగ్యం బాగుంటుంది. ఇంకొందరికి మాత్రం సమస్యలు మొదలవుతాయి. పెరుగు చల్లదని అనిపించినా.. ఇందులో కొన్ని లక్షణాలు శరీర ఉష్ణోగ్రతను పెంచేలా పనిచేస్తాయి. అందుకే ప్రతిరోజూ పెరుగు తినడం అందరికీ మంచిది కాదు అని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. కొంతమందిలో పెరుగు తిన్న తర్వాత శరీర ఉష్ణోగ్రత పెరగడం, జీర్ణ సమస్యలు, పొట్టలో ఉబ్బరం వంటి సమస్యలు కనిపించవచ్చు. ముఖ్యంగా పెరుగు పులిచి ఉంటే.. ఇది తినడం వల్ల అసౌకర్యాలు ఎక్కువవుతాయి.

పెరుగు జీర్ణం కావడానికి చాలా సమయం పడుతుంది. ఇది కొంతమందిలో అసౌకర్యం కలిగించవచ్చు. తినగానే వెంటనే జీర్ణం కావాలనుకునే వారికి ఇది సూటవ్వకపోవచ్చు. పెరుగు ఎక్కువగా తింటే మలబద్ధకం వచ్చే అవకాశం ఉంటుంది. అలాగే కొందరికి శ్వాస సంబంధిత సమస్యలు వస్తాయి. పెరుగు తిన్న వెంటనే అలాంటి ప్రభావాలు కనిపించకపోవచ్చు కానీ క్రమంగా తినడం వల్ల అవి కనబడుతాయి. చాలా మందికి పెరుగు తిన్న తర్వాత మొటిమలు, చర్మంపై గరుకుదనం, ర్యాష్‌లు వచ్చే అవకాశం ఉంటుంది. శరీరంలో వేడి పెరిగినట్లు అనిపించవచ్చు. ఇది అందరికీ ఉండకపోవచ్చు కానీ కొంతమందిలో స్పష్టంగా కనిపిస్తుంది. పెరుగు తేమతో కూడిన ఆహారం. ఈ తేమ కారణంగా శరీరంలో శ్లేష్మం పేరుకుపోతుంది. ఇది ముక్కు దిబ్బడ, ఛాతిలో బరువుగా ఉండటం లాంటి ఇబ్బందులు కలిగిస్తుంది. అంతేకాదు కొన్నిసార్లు ఒళ్లు వేడెక్కే ఛాన్స్ కూడా ఉంది.

పెరుగు తినడం పూర్తిగా తప్పు కాదు. కానీ ప్రతి రోజు తినాలంటే దాని ప్రభావాన్ని గమనిస్తూ తినడం మంచిది. కొంచెం తిన్నా మీ శరీరానికి ఎలా పనిచేస్తుందో గమనించాలి. సమస్యలు ఉంటే తగ్గించాలి లేదా ఆపేయాలి. ఈ వేసవిలో మీరు కూడా పెరుగు తింటున్నారా..? అయితే ఈ విషయాలు గుర్తు పెట్టుకోండి. ఆరోగ్యాన్ని బట్టి నిర్ణయం తీసుకోండి.

# అందంలో అప్సరస ఆమె

చాలా మంది ముద్దుగుమ్మలు నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్రలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తున్నారు. గ్లామర్ పాత్రలు మాత్రమే కాదు అవకాశం వస్తే ఎలాంటి పాత్ర అయినా చేస్తున్నారు. ఇక పై ఫొటోలో ఉన్న హీరోయిన్ ను గుర్తుపట్టారా. మొన్నటి వరకూ ఎక్కడ చూసినా ఆమె పేరే వినిపించింది. ఆమె వీడియోనే కనిపించింది.. తన అందంతో ప్రేక్షకులను కవ్విస్తుంది ఆ బ్యూటీ. అలాగే నటనతోనూ ఈ అమ్మడు తోపే.. ఇంతకూ ఆమె ఎవరో కనిపెట్టారా.? ఆమె కేవలం నటి మాత్రమే కాదు నిర్మాత కూడా.. ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించింది ఆమె. ఎవరో గుర్తుపట్టారా.? అందానికి కేరాఫ్ అడ్రస్ ఆమె.. పై ఫొటోలో ఉన్న నటి ఎవరో కాదు మలయాళ ముద్దుగుమ్మ మంజు వారియర్. తన 16వ ఏట 1995లో సాక్ష్యం అనే సినిమాతో తెరంగేట్రం చేసింది. మలయాళ ఇండస్ట్రీలో ఆమె ఎన్నో సినిమాలు చేసి ప్రేక్షకులను ఆకట్టుకుంది. అలాగే ఎన్నో పురస్కారాలు కూడా అందుకుంది. ఏ పళయుం కదన్ను సినిమాలోని నటనకుగానూ మంజు కేరళ రాష్ట్ర ఉత్తమ సినీ నటి పురస్కారం లభించింది. ఆ తరువాత ఆమె వరసగా నాలుగు సార్లు ఫిలింఫేర్ ఉత్తమ నటి పురస్కారం గెలుచుకుంది మంజు. ఇక పై ఫోటో ఆమె నటించిన అసురన్ సినిమాలోది. ధనుష్ హీరోగా నటించిన అసురన్ సినిమాలో ఆమె అద్భుతంగా నటించింది. ఈ సినిమాలో ధనుష్ భార్యగా కనిపించింది మంజు. వెట్రిమారన్ దర్శకత్వం వహించిన ఈ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచింది. ఇక మొన్నామధ్య ఈ అమ్మడు సూపర్ స్టార్ రజినీకాంత్ నటిస్తున్న వెట్టయన్ అనే సినిమాలో నటించింది. ఈ సినిమా నుంచి విడుదలైన ఓ సాంగ్ లో మంజు తన స్టెప్పులతో ఆకట్టుకుంది. దాంతో సోషల్ మీడియాలో ఎక్కడ చూసినా ఆ సాంగే కనిపించింది. ఆ సాంగ్ లో మంజు స్టెప్పులు ఇన్ స్టాలో రీల్స్ గా వైరల్ అవుతుంది. ఇటీవలే విడుదల 2 సినిమాలో విజయ్ సేతుపతికి జోడీగా నటించి ఆకట్టుకుంది.



# బాబోయ్.. పసిడి ఆల్‌టైమ్ రికార్డు..




పెళ్లిళ్ల సీజన్ మొదలైంది. బంగారం ధర పెరగడం వల్ల వివాహ బడ్జెట్ తీవ్రంగా ప్రభావితమైంది. బంగారం సామాన్యులకు అందనంత దూరంలోకి వెళ్ళిపోయింది. దేశీయ బంగారం ఫ్యూచర్స్ ధరలు ఈరోజు కొత్త రికార్డు సృష్టించాయి. ప్రపంచ మార్కెట్లో ధరలు పెరగడం వల్ల దేశీయ మార్కెట్లో కూడా ధరలు నిరంతరం పెరుగుతున్నాయి. సుంకాలపై అనిశ్చితి, అమెరికా-చైనా వాణిజ్య యుద్ధం తీవ్రతరం కావడంతో బంగారం సురక్షితమైన స్వర్గధామ ఆస్తిగా బలపడుతోంది. ఫ్యూచర్స్ మార్కెట్లోనే కాదు, స్పాట్ మార్కెట్లో కూడా బంగారం ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ప్రస్తుతం 1650 పెరిగి తులం బంగారం ధర 98,100తో ఆల్‌టైమ్ రికార్డు సృష్టించింది. అంటే లక్షకు అతి సమీపంలో ఉందన్నట్లు. వెండి ధర కూడా లక్షకు చేరుకుంది. ఎక్స్ఛేంజ్‌లో బంగారం ధరలో భారీ పెరుగుదల ఉంది. బుధవారం మధ్యాహ్నం, %వీజఃశ%లో బంగారం ధర 10 గ్రాములకు 1.71 శాతం లేదా రూ.1,600 పెరిగి రూ.95,051కి చేరుకుంది. బంగారంతో పాటు వెండి ధరలు కూడా భారీగా పెరిగాయి. %వీజఃశ%లో వెండి బుధవారం మధ్యాహ్నం నాటికి 1.50 శాతం లేదా రూ.1,425 పెరిగి కిలోకు రూ.96,199కి చేరుకుంది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో మందగమనం ఏర్పడినప్పుడల్లా, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు తలెత్తినప్పుడల్లా, ప్రపంచ వాణిజ్యంలో సంక్షోభం ఏర్పడినప్పుడల్లా లేదా ప్రపంచం ఎదుర్కొంటున్న ఏదైనా కొత్త సమస్య తలెత్తినప్పుడల్లా బంగారం సురక్షితమైన స్వర్గధామంగా బలపడటం ప్రారంభమవుతుంది. ఈ పరిస్థితులలో పెట్టుబడిదారులు, కేంద్ర బ్యాంకులు బంగారం పెద్ద మొత్తంలో కొనుగోళ్లు చేస్తాయి. ఇది బంగారం ధరలను పెంచుతుంది. ఈ సమయంలో సుంకాల రూపంలో ప్రపంచ వాణిజ్యానికి కొత్త సవాలు ఎదురైంది. సుంకాలకు సంబంధించి అనిశ్చితి ఉంది. అమెరికా, చైనా మధ్య వాణిజ్య యుద్ధం పెరుగుతోంది.

## రోహిత్ రేంజు! రూ.275 లేని పేదరికం నుంచి ఇప్పుడు అరుదైన గౌరవం వరకు..




ఫామ్ ఈజ్ టెంపరరీ, క్లాస్ ఈజ్ పర్మినెంట్.. గొప్ప గొప్ప ఆటగాళ్లు ఫామ్ కోల్పోయి కాస్త ఇబ్బంది పడుతున్న సమయంలో, వాళ్లు మళ్లీ ఫామ్ అందుకున్న టైమ్‌లో మాట వాడుతుంటారు. అది అక్షర సత్యం. క్రికెట్ గురించి మాట్లాడుకుంటే.. ఎంతో మంది దిగ్గజ క్రికెటర్లు.. కెరీర్ బిగినింగ్ నుంచి వేల పరుగులు చేసి, పదుల సంఖ్యలో సెంచరీలు చేసి, ఎన్నో మ్యాచ్‌లను వంటి చేత్తో గెలిపించి, తమ దేశాన్ని అంతర్జాతీయ వేదికల్లో విశ్వవిజేతగా నిలిపిన తర్వాత కూడా కొన్ని సార్లు కెరీర్ చివరి దశలో వాళ్ల స్థాయికి తగ్గట్లు ఆడలేకపోతుంటారు. దాంతో.. సహజంగానే విమర్శలు కూడా వస్తుంటాయి. రన్స్ చేయలేనప్పుడు రిటైర్మెంట్ ఇచ్చేయొచ్చు కదా అంటూ కొంతమంది కాస్త ఘాటుగా రియాక్ట్ అవుతుంటారు. దురదృష్టవశాత్తు ప్రస్తుతం రోహిత్ శర్మ విషయంలో కూడా ఇలాంటి విమర్శలే ప్రస్తుతం ఎక్కువగా వినిపిస్తున్నాయి. ఐపీఎల్ 2025లో భాగంగా ముంబై ఇండియన్స్ తరఫున ఆడుతున్న రోహిత్ శర్మ సరైన ఫామ్‌లో లేడని, రన్స్ చేయలేకపోతున్నాడని, జట్టుకు భారంగా మారాడంటూ హిట్‌మ్యాన్‌ను దారుణంగా ట్రోల్ చేస్తున్నారు. ఇలాంటి విమర్శలు ఒక పక్క వినిపిస్తున్న టైమ్‌లోనే.. అసలు రోహిత్ శర్మ అంటే ఎవరో తెలిసేలా.. ఎంసీఏ ముంబై క్రికెట్ అసోసియేషన్ అద్భుతమైన నిర్ణయం తీసుకుంది. ముంబైలోని ప్రతిష్టాత్మక వాంఖడే స్టేడియంలో ఓ స్టాండ్‌కు రోహిత్ శర్మ పేరు పెడుతున్నట్లు వెల్లడించింది. ఎంతో చరిత్ర కలిగిన వాంఖడే స్టేడియంలో ఓ స్టాండ్‌కు పేరు పెట్టడం అంటే సాధారణ విషయం కాదు. ముంబై నుంచి ఎంతో మంది క్రికెటర్లు వచ్చినా.. అది కొద్ది మందికి మాత్రమే ఈ అరుదైన గౌరవం దక్కింది. ఇప్పుడు ఆ గౌరవం రోహిత్ శర్మకు కూడా దక్కుతుంది. రోహిత్ పేరు మీద ఓ స్టాండ్‌కు నామకరణం చేయనున్నారు. ఇప్పటికే వాంఖడేలో క్రికెట్ సచిన్ టెండూల్కర్‌తో పాటు మరి కొంతమంది దిగ్గజాల పేరుతో స్టాండ్స్ ఉన్నాయి. ఇక నుంచి రోహిత్ శర్మ స్టాండ్ కూడా దర్శనమివ్వనుంది. రోహిత్ శర్మకు దక్కుతున్న ఈ అరుదైన గౌరవానికి రోహిత్ ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు. ఇది రా రోహిత్ రేంజ్ అంటూ సోషల్ మీడియాలో పోస్టు చేస్తూ.. రోహిత్‌పై వచ్చే విమర్శలకు సమాధానం ఇస్తున్నారు. నిజానికి ఇప్పుడు వాళ్ల సంతోషంలో అర్థం, వాళ్ల కోపానికి కారణం ఉంది. ఎందుకంటే.. రోహిత్ శర్మ చాలా మంది క్రికెటర్లలా కాదు.. చాలా పేదరికం నుంచి పైకొచ్చిన ఆటగాడు. తల్లిదండ్రులకు భారమై.. అమ్మమ్మ ఇంట్లో ఉండి పెరిగిన బిడ్డ. స్కూల్ ఫీజు కోసం కనీసం 275 రుపాయాలు కూడా లేని కడు పేదరికం నుంచి ఈ స్థాయికి చేరుకున్న రోహిత్ శర్మ కచ్చితంగా ఎంతో మందికి స్ఫూర్తి. రోహిత్ శర్మ ఓ స్కూల్ తరఫున క్రికెట్ ఆడుతుంటే దినేస్ లాడ్ అనే ఓ పెద్ద స్కూల్ కోచ్ చూశాడు. అప్పుడే రోహిత్‌లోని టాలెంట్‌ను అతను గుర్తించాడు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..